


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024






## గెలిచేది కూటమి... వైసీపీ ఓటమి తథ్యం

* ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికే కూటమి నిర్ణయం తీసుకున్నాం
* కూటమి ప్రభుత్వంలో ఇప్పుడున్న ఏ పథకం ఆగిపోదు
* కల్తీ మద్యం దెబ్బకు ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి
* రైతుల ముఖంపై చిరునవ్వు తెచ్చేలా పాలన ఉంటుంది
* ఉమ్మడి తూర్పు గోదావరిపై మిథున్ రెడ్డి ఆధిపత్యం ఏమిటి?
* జగన్ సింహం... సింగిల్ గా వస్తాడు అని వైసీపీ అంటోంది– వృద్ధాప్యంలోకి వచ్చిన సింహమే సింగిల్ గా చేవలేక చస్తుంది
* పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'రాష్ట్ర ప్రజలకు ఉచిత పథకాలు కాదు... ఉపాధి చూపించే కూటమి ప్రభుత్వం రావాలి. యువతను జాబ్ క్యాలెండర్లు పేరుతో మోసం చేసే మాటలు కాదు.. నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది, ఉపాధి భరోసానిచ్చే కూటమి పాలన రావాలి.. మహిళలపై అత్యాచారం జరిగితే అలాంటివి సాధారణం అని వెటకారంగా మాట్లాడే పాలకులొద్దు... మహిళలకు సంపూర్ణ భరోసానిచ్చే కూటమి సర్కారు రావాల'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు మెరుగైన, ఉన్నతమైన పాలన తీసుకురావాలనే సంకల్పాన్ని ఇప్పటికే ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడు గారు, నేను తీసుకున్నాం. ప్రజలు కూడా వారి బంగారు భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభ్యున్నతి కోసం వచ్చే ఎన్నికల్లో కూటమికి అండగా నిలబడాలనే సంకల్పాన్ని తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజల చేతుల్లోనే ప్రజల భవిష్యత్తు ఉంది.. రాష్ట్ర ఉన్నతి ఉంది అని చెబుతూ కూటమిని గెలిపించి, దాష్టీకాలకు చిరునామా అయిన వైసీపీని ఇంటికి పంపాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం పెద్దాపురం నియోజకవర్గం, సామర్లకోటలో జరిగిన వారాహి విజయభేరీ సభలో ఆయన ప్రసంగించారు. పెద్దాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ లోక్ సభ నుంచి పోటీ చేసున్న శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ లను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాజకీయాల్లో సైద్ధాంతిక విబేధాలు ఉంటాయి. పాలసీల పరంగానూ విబేధాలు ఉండొచ్చు. కాని వ్యక్తిగత కక్షలు తీర్చకోవడానికి రాజకీయాలు ఉపయోగపడకూడదు. జగన్ తన కక్ష తీర్చుకోవడానికి అన్యాయంగా తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ చంద్రబాబు గారిని జైల్లో పెడితే, నాలుగు దశాబ్దాలపాటు పార్టీని నడిపిన ఆయన కష్టాన్ని అర్థం చేసుకొని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకొని ఆ రోజు వారికి మద్దతుగా నిలిచాం. ఆ కలయిక ఇప్పుడు మూడు పార్టీల కూటమిగా మారింది. రాబోయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతోంది. రాష్ట్రంలోని ఆడపడుచులు ఈ వైసీపీ ప్రభుత్వంపై పిడికిలి బిగించాలి. వైసీపీ చేసిన రాక్షస పాలనను ఆడబిడ్డలు గుర్తు తెచ్చుకోవాలి. బయటకు రండి.. చేయి ఎత్తండి. వైసీపీని నేలమట్టం చేసేద్దాం. పార్టీ నడపలేరు అన్న మాటల నుంచి పుట్టిన కసి, కోపం నుంచి దశాబ్ద కాలంగా నన్ను పార్టీ నడిపేలా చేసింది. జనసేనకు ఉన్నది జనబలం.. జనసైనికుల బలం. ఈరోజు రాష్ట్ర భవిష్యత్తును నిలబెట్టే దిశగా జనసేన ముందుకు వెళ్తుంది.

### * రైతు కన్నీరు లేని పాలన తీసుకొస్తాం

నదులు అనుసంధానం చేసి రైతులకు మంచి జరిగేలా చూడాలన్నదే కేంద్రం ఆకాంక్ష. దీనికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లి చివరి ఎకరాకూ నీరు అందేలా చూడాలన్నది నా కల. కాలువల్లో పూడికలు తీసేలా, డ్రైనేజీల పారుదల సక్రమంగా సాగేలా చేస్తాం. రైతు కన్నీరు పెట్టని రాజ్యాన్ని తీసుకొస్తాం. వైసీపీ పాలనలో పది మందికి అన్నం పెట్టే అన్నపూర్ణ బిడ్డలైన రైతులు ఏడుస్తున్నారు. గిట్టుబాటు ధర లేదు. సాగు భారమైంది. రానురాను పెట్టుబడులు పెరుగుతున్నాయి. సరైన ధర లేదు. కనీసం పంట అమ్ముకున్నా డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదు. ప్రభుత్వం పెట్టిన పనికిమాలిన రైతు భరోసా కేంద్రాల్లో ఏ పని రైతుకు జరగడం లేదు. ఇలా ఎటు చూసినా వారి బాధలు నన్ను కదిలిస్తున్నాయి. ఏమైనా అడిగితే కేసులు పెడుతున్నారు. వైసీపీ గుండాలను పంపి కొడుతున్నారు. నోటికి ఎంతొస్తే అంత మాటను రైతులపై వాడుతున్నారు. వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.

### * ఇప్పుడున్న ఏ ఒక్క పథకం ఆగిపోదు.. నాదీ హామీ

వైసీపీ ప్రభుత్వంలో ఇప్పుడు అమలు అవుతున్న ఏ సంక్షేమ పథకం కూటమి ప్రభుత్వంలో ఆగిపోదు. నేను దీనిపై హామీ ఇస్తున్నా. వ్యక్తిగతంగా ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి మాటను అమలు అయ్యేలా చూస్తాం. దీనిపై వ్యక్తిగత బాధ్యత తీసుకుంటాను. వైసీపీ పాలనలో దాష్టికాలు తారస్థాయికి చేరాయి. సామర్లకోట మండలం, పి. వేమవరం గ్రామంలో మేడిది నాగబాబు అనే డిగ్రీ పూర్తి చేసిన యువకుడు వైసీపీ అక్రమాల మీద సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే అతడిపై హత్యాయత్నం కేసు పెట్టారు. కాకినాడ రూరల్ పరిధిలో కిరణ్ చౌదరి అనే డాక్టరుని పాలకులు వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. ఇలాంటి దారుణమైన పరిస్థితి రాష్ట్రంలో మారాలి. మనమంతా అనుకుంటే మారుతుంది. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలకు తగిన ప్రాధాన్యం ఉంటుంది. ప్రతి వైసీపీ గూండాను మోకాళ్ల మీద నడిపించే పరిస్థితి తీసుకొస్తాం. ప్రజలు నిర్భయంగా బతికేలా చూస్తాం.

### * ఆరోగ్య శ్రీ బిల్లులు ఇవ్వరు... పేదల బతుకులకు భరోసా లేదు

వైసీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకానికి రూ.1200 కోట్లు పెండింగ్ లో ఉంది. దీనిపై ఆస్పత్రుల యాజమాన్యాలు అడిగి అడిగి వేశారిపోయాయి. సర్జికల్ ఆంకాలజీ కేసులు 6 వేలు పెండింగ్ లో ఉన్నాయి. 60 వేల కే షీట్లు పెండింగ్ లో ఉన్నాయి. 2019 నుంచి 2021 వరకు 17.16 లక్షల అప్లికేషన్లు ఆరోగ్య శ్రీ కింద వస్తే, 9.24 లక్షల క్లయిమ్స్ ఇప్పటికీ క్లియర్ చేయలేదు. వారికి బిల్లులు ఇవ్వడం లేదు. ఆరోగ్య శ్రీ బిల్లులు ఇవ్వాలని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు మూడుసార్లు సమ్మెకు పిలుపు ఇచ్చారంటే ఆరోగ్య శ్రీ అమలు తీరును అర్థం చేసుకోవచ్చు. చాలా ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీని ఒప్పుకోవడం లేదు. డబ్బులు కట్టాలని పేదలను అడుగుతున్నారు. మరి పేదలకు ఆరోగ్య భరోసా ఇచ్చే దారి ఏదీ..? ప్రజల పన్నుల నుంచి కట్టే డబ్బు ఎక్కడికి వెళ్తుంది..? అసలు ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదు...? దీనిపై సర్కారు సమాధానం చెప్పాలి.

### * రాష్ట్రంలో కల్తీ మద్యం మరణాలు అధికం



రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రభావంతో ప్యాంక్రియాస్, కిడ్నీ వ్యాధుల మరణాలు అధికం అయ్యాయి. వైసీపీ పాలకుడు మాత్రం ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తూ రూ.41 వేల కోట్లు సంపాదించాడు. ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి దండుకున్నాడు. ప్యాంక్రియాస్, కిడ్నీ, లివర్ వ్యాధులతో ఆంధ్రప్రదేశ్ లో మరణాలు బాగా పెరిగాయని వైద్య నివేదికలు చెబుతున్నాయి. మద్యం విపరీతంగా కల్తీ కావడం వల్ల దాని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి వస్తోంది. పాలకులు మాత్రం కల్తీ మద్యాన్ని ప్రభుత్వ దుకాణాల్లో బహిరంగంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మద్యం ఆర్డర్లలో 74 శాతం సంపద రెండు కంపెనీల వద్దనే ఉంది. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి చెందిన స్పైఆగ్రోస్, అదాన్ డిస్టలరీస్ కే మద్యం ఆర్డర్లు ఇచ్చారు. ప్రజల డబ్బు ఎక్కడికి వెళ్తుందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రజాధనాన్ని ఇలా మద్యం ద్వారా మింగి, ప్రజా ఖజానా నుంచి రూ.1300 కోట్లు వైసీపీ రంగులు వేసుకునేందుకు వెచ్చించారు. కోర్టులు మొట్టికాయలు వేయడంతో రంగులు తొలగించడానికి మరో రూ.1000 కోట్లు దుర్వినియోగం చేశారు. ఇవన్నీ చూస్తే బాధేస్తుంది. ఆంధ్రప్రదేశ్ పచ్చగా ఉండాలన్నది కల. రైతు ఏడవకూడదన్నది నా ఆశయం.. యువత చిరునవ్వుతో బతకాలన్నది నా ఆకాంక్ష.. ఆడబిడ్డలు ఆర్థిక శక్తులుగా మారాలన్నది నా అభిలాష.

### * ముసలి సింహమే సింగిల్ గా వస్తుంది

మాట్లాడితే వైఎస్ జగన్ నేను సింహం. సింగిల్ గా వస్తాను అంటాడు. సింహం ఎప్పుడూ వేటాడదు. వేటాడేలా తన సైన్యాన్ని పంపుతుంది. శివంగులు వేటాడుతాయి. ఇక జీవితం అయిపోయిన క్రమంలో, ముసలి వయసులో తన మాట ఎవరూ వినని సమయంలోనే సింహం ఒంటరి అయిపోతుంది. చేవలేక చస్తుంది. అది తెలుసుకోవాలి. అయినా ఇదేమీ జంతు ప్రపంచం కాదు.. మనుషుల ప్రపంచం. ఇది ఆంధ్రప్రదేశ్ నేల. ఈ అందమైన నేలలోకి ద్వారంపూడి లాంటి వారే కాదు.. ఏ రౌడీ వచ్చినా పోరాడుతా. ప్రజలకు అండగా నిలుస్తాం. అన్నం పెట్టే రైతుకు భుజం కాస్తాను. మహిళలకు భద్రత, యువతకు ఉపాధి భరోసా ఇచ్చే పనిచేస్తాను. పవన్ కళ్యాణ్ పండ్లు ఇచ్చే చెట్టు లాంటి వాడు. మీకు నేను ఇచ్చే పండు తిని ఆనందిస్తే.. మీ కళ్లలో ఆనందం చూసి ఉప్పొంగిపోయే వ్యక్తి పవన్ కళ్యాణ్. ఈ వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం జరిగింది. దళితులపై దాడులు, హత్యలు జరిగాయి. గొంతు ఎత్తితే కేసులు పెట్టారు. పెద్దాపురం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, ఇసుక, మట్టిని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు కనుసన్నల్లో అమ్ముకున్నారు. ప్రకృతి సంపదను దోచు కుంటున్న వారిని వదిలిపెట్టం. రామేశ్వరం మెట్టలో 600 ఎకరాల్లో మైనింగ్ చేసి మింగేసిన వారికి తగిన బుద్ధి చెబుతాం.


కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024






నివాసయోగ్యం స్థలాలను సెంటు భూమి స్కాంలో భారీగా మింగేశారు. పెద్దాపురం నియోజకవర్గంలో 55 ఎకరాల్లో 20,040 మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కేవలం 1019 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. కేవలం 5 శాతం మాత్రమే లబ్ధిదారులకు ఇళ్లు కట్టించారు. ప్రచారం యావ తప్ప వైసీపీ ప్రజలకు చేసిందేమీ లేదు. తూర్పు గోదావరి జిల్లాలో అడ్డు వచ్చిన ఎవరినీ ఈ మిథున్ రెడ్డి బతకనివ్వడు. తూర్పుగోదావరి లో ఏ మైనింగ్ తవ్వకాలు జరగాలన్నా, ఏ పని జరగాలి అన్నా మిథున్ రెడ్డికి చెప్పి జరగాలి. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ ఆధిపత్యం చూపించడానికి మిథున్ రెడ్డి ఎవరు..? తూర్పుగోదావరి జిల్లా నాయకులకు ఇక్కడి వనరులపై ఆధిపత్యం ఉండాలి. స్థానిక నాయకులకు అధికారం ఉండాలి. నేను అన్ని కులాలను సమానంగా చూస్తాను. అన్ని కులాలకు సొంత వ్యక్తిలా ఉంటాను. అయితే కాపు రిజర్వేషన్ల గురించి ఈ ముఖ్యమంత్రి గతంలో గట్టిగా చెప్పాడు. కాపు రిజర్వేషన్ల ఉద్యమాన్ని తన రాజకీయ లబ్ధికి చక్కగా వాడుకున్నాడు. ఎందరో అమాయకుల మీద కేసులు పెట్టించి ఇరికించాడు. చివర్లో మాత్రం కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదు అని తెగేసి చెప్పాడు. ఇలాంటి వ్యక్తికి కాపులంతా గతంలో ఓటేశారు. దీనిపై కాపు నాయకులు ఆలోచించాలి. కాపు సామాజిక వర్గం, బీసీ, ఎస్సీలు ఆలోచించాలి. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వనని తేలికగా చెప్పిన వ్యక్తికి కాపు నాయకులు ఎలా నిలబడతారు..? దళితులను చంపి డోర్ డెలివరీలు చేసిన వ్యక్తికి మేం ఎందుకు నిలబడాలి అని దళిత సోదరులు ఆలోచించాలి. బీసీల సబ్ ప్లాన్ ను చంపేసిన వ్యక్తికి మేం ఎందుకు నిలబడాలి అని బీసీలు అడగాలి. వైఎస్ జగన్ చిరంజీవి గారిని ఇంటికి పిలిచి మరీ అవమానం చేశాడు. హీరో శ్రీ మహేష్ గారిని, శ్రీ ప్రభాస్ గారిని అవమానించాడు. ఆయన ముందు అంతా చేతులు కట్టుకోవాలి. అణిగిమణిగి ఉండాలి. జగన్ ఏమైనా దిగి వచ్చాడా..?

* పెద్దాపురం సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో తీరుస్తాం

కేంద్రం సహాయంతో నిర్మించిన టిడ్కో ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇవ్వలేదు. ఇళ్లన్నీ పాడయ్యేలా జగన్ కక్ష కట్టారు. ఇప్పుడు అన్నిచోట్లా టిడ్కో ఇళ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పెద్దాపురం నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలున్నాయి. ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు ఇచ్చే జలజీవన్ మిషన్ పథకాన్ని జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించింది. గోదావరి నుంచి భారీ పైపులైను వేసి సామర్లకోట, పెద్దాపురం ప్రాంతాలకు తాగునీరు ఇస్తామని చెప్పిన జగన్ తర్వాత దాన్ని పట్టించుకోలేదు. సామర్లకోట లో 120 ఏళ్ల చరిత్ర కలిగిన డెక్కన్ షుగర్ ఫ్యాక్టరీని 3 ఏళ్ల క్రితం మూసేశారు. రాష్ట్రంలో సహకార చక్కెర కర్మాగారాలు మూతపడుతున్నాయి. కేంద్రం సహకారం ఇస్తున్నా, వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. గత నాలుగేళ్లగా రాష్ట్రంలో 90 వేల ఎకరాల్లో చెరకు పంట తగ్గిపోయింది. చెరకు రైతుకు ఇవ్వాల్సిన డబ్బులను వెంటనే ఇవ్వకుండా 6 నెలల నుంచి 8 నెలలు పెండింగ్ పెడుతున్నారు. కేంద్రం చెరకు రైతు కోసం ప్రోత్సహించినా, మద్దతు ధర చెరకు టన్నుకు రూ.1000 పెంచినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. పెండలం దుంప బాగా పండే ప్రాంతంలో సగ్గుబియ్యం పరిశ్రలమకు కరెంటు కోతలు ఎక్కువగా ఉన్నాయి. దీన్ని సరిజేస్తాం. కమ్యూనిటీ హెల్త్ సెంటరును 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతాం. 2020లో కట్టమూరు కాండ్రేకోట, తూర్పుపాకాల ప్రజలకు ఎంతో అనువుగా ఉండే వంతెన కూలిపోతే పట్టించుకోలేదు. ఆ వంతెన నిర్మించే బాధ్యత తీసుకుంటాం. ఏలేరు ఆధునీకరణకు మాటిచ్చాం. అయిదు నియోజవకర్గాలకు ప్రధానమైన దాన్ని పూర్తి చేస్తాం. పామాయిల్ రైతులకు తగిన మద్దతు ధర వచ్చేలా చూస్తాం. మెట్ట గ్రామాలకు సురంపాలెం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి పుష్కర్ కాలువ ద్వారా నీరు అందించే బాధ్యత తీసుకుంటాం. ఉద్యాన పంటలకు తోడ్పాటు అందిస్తాం. ఏడీబీ రోడ్డును ఆరునెలల్లో పూర్తి చేస్తాం. 60 కిలోమీటర్ల కెనాల్ రోడ్డు అభివృద్ధి బాధ్యత తీసుకుంటాం. దశాబ్దకాలంగా పోరాటం చేస్తున్నాను తప్ప ఎప్పుడు విజయాన్ని చూడలేదు. ప్రజలంతా నిండు మనసుతో భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కూటమిని గెలిపించండి. నాకు విజయం రుచి చూపించండి. మీకు సేవకుడిలా పనిచేస్తాను. పెద్దాపురం నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ నిమ్మకాయల చినరాజప్పకు సైకిల్ గుర్తుపై, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న శ్రీ ఉదయ్ శ్రీనివాస్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి, ఆశీర్వదించండి'' అని కోరారు.

# అవినీతిని అరికడతాం... కూటమి హామీలు అమలు చేస్తాం



* హామీలు అమలు చేయడం సాధ్యం కాదని జగన్ మాట్లాడటం హాస్యాస్పదం
* ప్రతి పథకంలో వైసీపీ నాయకులు కోట్లు దోచుకున్నారు
* స్కూలు పిల్లల చిక్కీల్లో కూడా రూ. 61 కోట్ల అవినీతి జరిగింది
* విద్యార్థుల ట్యాబ్ ల్లో రూ.212 కోట్లు దోచుకున్నారు
* మద్యపాన నిషేధం అని చెప్పి జగన్ రూ. 41 వేల కోట్లు వెనకేసుకున్నారు
* ఇవన్నీ ఆపితే హామీల అమలు సాధ్యమే
* రాజకీయ భిక్ష పెట్టిన శ్రీ చిరంజీవికి అవమానం జరిగితే స్పందించని వ్యక్తి కన్నబాబు
* విశ్వాసం లేని ఇలాంటి వ్యక్తులను ఇంటికి పంపాలి
* కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వారాహి విజయయాత్ర బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: కూటమి పార్టీలు ప్రకటించిన హామీల అమలు సాధ్యం కాదని జగన్ మాట్లాడటం హాస్యాస్పదమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. అవినీతిని నిరోధించి, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్తే హామీలు అమలు సాధ్యమేనని అన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్ రూ.41వేల కోట్లు దోచుకున్నారు... ఇసుకలో వేలకోట్లు మింగేశారు.. వాలంటీర్లకు సన్మానాలు పేరుతో రూ.705 కోట్లు తగలేశారు.. ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయడానికి రూ. 13 వందల కోట్లు... ఆ రంగులు తీయడానికి వెయ్యి కోట్లు ఖర్చు చేశారు.. చిన్న పిల్లల చిక్కీల్లో కూడా రూ.61 కోట్లు దోచుకున్నారు.. విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్ ల్లో రూ.212 కోట్లు అవినీతి జరిగింది.. ఇలాంటివన్నీ అరికడితే హామీలు అమలు పెద్ద కష్టం కాదని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెంలో వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభ నిర్వహించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి శ్రీ పంతం నానాజీ, కాకినాడ లోక్ సభ స్థానం నుంచి శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు. వీరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... “2024 సార్వత్రిక ఎన్నికలు మన భవిష్యత్తుకు చాలా కీలకం. ఒకటికి పదిసార్లు ఆలోచించి యువత, మహిళలు, పెద్దలు ఓట్లు వేయాలి. దేశం బాగుండాలి... రాష్ట్రం బాగుండాలి అనుకునే వ్యక్తిని. అందరికీ సమ న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటాను. శెట్టిబలిజలపై తొమ్మిది వేలకుపైగా అక్రమ కేసులు బనాయించారని తెలిసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్రమ కేసులను ఎత్తి వేస్తాం.

* రాష్ట్రం బాగుండాలి అనే ఆలోచనే తప్ప... స్వార్థం లేదు



నేను ఏనాడూ నా స్వార్థం కోసం ఆలోచించలేదు. రాష్ట్రం బాగుండాలి, ప్రజలు బాగుండాలి అని మాత్రమే ఆలోచిస్తాను. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడి గారిని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు. ఆ సమయంలో నా స్థానంలో ఎవరున్నా... నేను ఎదగాలి, నా పార్టీ ఎదగాలి అని ఆలోచిస్తారు. కానీ నేను అలా ఆలోచించలేదు. రాష్ట్రం బాగుండాలని అని ఆలోచించి రాజమండ్రి జైలుకు వెళ్లి ఆయన్ను కలిసి మద్దతు ప్రకటించాను. రాష్ట్రం బాగుండాలి అంటే ఒక నాయకత్వం సరిపోదు. చాలా మంది నాయకుల అనుభవం కావాలి. అన్ని లోతుగా ఆలోచించి కష్టాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీకి భుజం కాశాము. ఒంటరిగా వెళ్తే 50 స్థానాలు పోటీ చేయొచ్చు... కానీ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మమ్మల్ని మేము తగ్గించుకొని త్యాగాలు చేశాము. వైసీపీ లాంటి అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలంటే మూడు పార్టీలు కలవాల్సిందే.

* రూ.1000 కోట్ల అవినీతి సామ్రాజ్యాన్ని స్థాపించాడు

కాకినాడ రూరల్ శాసనసభ్యుడు కురసాల కన్నబాబుతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. దశాబ్ద కాలంగా రోడ్ల మీద తిరుగుతూ, నలుగుతున్నానంటే దానికి ఒకానొక కారణం కన్నబాబే. ఆ రోజు ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడానికి మూల కారకుడు ఆయన. డొక్కు స్కూటర్ మీద తిరిగిన వ్యక్తి ఈ రోజు వెయ్యి కోట్లకు అధిపతి అయ్యాడు. ఒక నాయకుడు అంచెలంచెలుగా ఎదిగితే తప్పు లేదు. నమ్మినవారినే నలిపేసి ఎదగకూడదు. నియోజకవర్గం పరిధిలో రూ.20 కోట్ల విలువైన 4.86 ఎకరాల భూమిలో లే అవుట్ వేశారు. ఈ లేఅవుట్ లో 20 మంది స్థలాలు కొనుగోలు చేశారు. అయితే ఇదే భూమిని కడప జిల్లాకు చెందిన ఒక వ్యక్తి నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్ వాట్సప్ నంబర్: +91 9440176789

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024







ఎమ్మెల్యే ప్రోద్భలంతో రౌడీలను పెట్టుకుని చుట్టూ గోడ కూడా కట్టించేశాడు. బాధితులు మొత్తుకున్నా, పోలీస్ స్టేషన్ కి వెళ్లినా ఫలితం లేకపోవడంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. రూరల్ నియోజకవర్గంలో ఎవరు లేఅవుట్ వేయాలన్నా ప్రత్యేక ప్యాకేజీలతో దండుకుంటున్నాడు. అనుమతి ఉన్న లేఅవుట్లకు రూ. 20 లక్షలు, అనుమతి లేకపోతే రూ.30 లక్షలు, పంటకాలువలను ఆక్రమించి లేఅవుట్ నిర్మిస్తే ఇంకో రేటు కట్టి దండుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ తగాదాల్లో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. డాక్టర్ కిరణ్ చౌదరి అనే వ్యక్తి దగ్గర ఇలానే ఆస్తులు రాయించుకొని వేధించారు. చివరకు ఆయన ఆత్మహత్య చేసుకునేలా చేశారు. సూర్యారావు పేటలో మత్స్యకారులు గుడిసెలు బలవంతంగా ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో 750 ప్లాట్లు వేసి 30 మాత్రమే వారికి ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే మోసపోయిన మత్స్యకారులకు న్యాయం చేస్తాం. కొంగోడు గ్రామానికి బ్రిడ్జ్ చాలా అవసరం. బ్రిడ్జ్ కట్టడానికి వచ్చిన కాంట్రాక్టర్ కమీషన్ ఇవ్వలేదని తరిమేశారు. ఇవన్నీ చూస్తుంటే నాకు తెలిసిన కన్నబాబేనా ఈయన అనిపిస్తోంది. జగన్, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డితో తిరిగితే ఇంత దారుణంగా తయారవుతారా..?

*** శ్రీ చిరంజీవిని అవమానిస్తే ఏం చేస్తున్నావ్?**

ఈ రోజు కన్నబాబు అనుభవిస్తున్న పదవులు చిరంజీవి గారు పెట్టిన భిక్ష. సినిమా టికెట్ల రేట్లు పెంపు విషయం హీరోలకు సంబంధం లేదు. అయినా నిర్మాతల బాగు కోసం శ్రీ చిరంజీవి గారు, శ్రీ ప్రభాస్ గారు, శ్రీ మహేష్ బాబు గారు వంటి పెద్ద హీరోలు జగన్ దగ్గరకు వెళ్లారు. వారంతా సీఎంను బతిమిలాడుతున్నట్లు వీడియో తీయించుకొని జగన్ ఆనందం పొందాడు. అజాతశత్రువు లాంటి చిరంజీవి గారిని, నీకు రాజకీయ భిక్ష పెట్టిన చిరంజీవి గారిని ఆ నీచుడు అవమానిస్తే నీకు బాధ కలగలేదా కన్నబాబు..? ఆయనకు అండగా నిలబడాలని అనిపించలేదా..? విశ్వాసం లేని వ్యక్తిని ఇంటికి పంపే సమయం వచ్చింది.

*** వాళ్ల సంగతి తేల్చడానికే ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నాను**

రాష్ట్రం గంజాయికి కేరాఫ్ గా మారిపోయింది. ఏ మూలకు వెళ్లినా విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుంది. కస్టమ్స్ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడల్లా కాకినాడ తీర ప్రాంతంలో పడవలు తగలబడిపోతున్నాయి. యువత గంజాయికి బానిసై భవిష్యత్తు, ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. యువత గంజాయి మత్తుకు బానిసలవ్వడంతో తల్లితండ్రులు కన్నీరు పెట్టుకుంటుంటే ద్వారంపూడి, కన్నబాబుకు జేబులు నిండుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయి స్మగ్లింగ్ ను ఉక్కుపాదంతో నలిపేస్తాం. ద్వారంపూడి, కన్నబాబులతో నరకం స్పెలింగ్ రాయిస్తాం. వాళ్ల సంగతి తేల్చడానికే నేను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నాను. రౌడీయిజం, దాష్టీకాలకు భయపడి యువత ముందుకు రాకపోతే సమాజంలో మార్పు రాదు. మార్పు రాని సమాజం కుళ్లిపోతుంది. జగన్ ను గద్దెదించడానికి యువత అవిరామంగా కష్టపడాలి. 30వేల మంది ఆడబిడ్డలు రాష్ట్రం నుంచి అదృశ్యమైపోతే మాట్లాడని ఈ ముఖ్యమంత్రి మనకు అవసరం లేదు. ఈ నేల కోసం కష్టపడే వ్యక్తుల సమూహం మనకు అవసరం.

*** 30వ తేదీన కూటమి మ్యానిఫెస్టో**

దేశంలో గుజరాత్ తరువాత మన రాష్ట్రంలోనే ఎక్కువ తీర ప్రాంతం ఉంది. 30 శాతం మత్స్య సంపద మనమే ఎగుమతి చేస్తున్నాం. అయినా మత్స్యకారుల జీవితాల్లో మార్పు రావడం లేదు. కూటమి అధికారంలోకి రాగానే మత్స్యకారులను గుండెల్లో పెట్టి చూసుకుంటాం. తుపాన్లు తట్టుకునేలా ఇళ్లు, తుపాన్ షెల్టర్లు నిర్మిస్తాం. రూ.10 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తాం. రమణయ్యపేట, వలసపాకల, తమ్మవరం ప్రాంతాల్లో పారిశ్రామిక వ్యర్థాల వల్ల మత్స్య సంపద చనిపోతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల యాజమానులతో మాట్లాడి వ్యర్థాలను శుద్ధి చేసిన తరవాతే సముద్రంలోకి వదిలేలా చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం నింపుతాం. జూనియర్ కాలేజ్, క్రీడాకారులకు అవుట్ డోర్ స్టేడియం అవసరం ఉంది. ప్రాథమిక ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా మారుస్తాం. ప్రతి ఇంటికి తాగడానికి మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా డీజిల్, గంజాయి మాఫియాలను తొక్కేస్తాం. కౌలురైతులకు గుర్తింపు కార్డులు అందిస్తాం. మన ఆస్తులు, భూములు దోచుకోవడానికి వైసీపీ నాయకుడు చాలా ప్రమాదకరమైన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తీసుకొస్తున్నాడు. దీని వల్ల వాళ్లు మన భూములు దోచుకోవడం సులభం అవుతుంది. మన భూములు వారి బారినపడకుండా జాగ్రత్తగా ఉండాలి.

*** కాపులకు రిజర్వేషన్ ఇవ్వనని చెప్పిన వ్యక్తి జగన్**

వైసీపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీలనే కాకుండా అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం చేసింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 27 పథకాలను తొలగించింది. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును తొలగించింది. ఒక ఎమ్మెల్సీ అయితే దళితుడు అయిన తన మాజీ డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశాడు. అధికారం ఉంది కదా అని మర్డర్లు, దోపిడీలు చేస్తామంటే ఎలా..? కాకినాడ లోక్ సభ స్థానం నుంచి వైసీపీ తరఫున చలమలశెట్టి సునీల్ పోటీ చేస్తున్నారు. ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదు. ఐదేళ్లకోసారి పార్టీ మారుతుంటాడు. ఒక పార్టీనే నమ్ముకొని ఉండనోడు... రేపు మీకేమి న్యాయం చేస్తాడు. కాపులకు రిజర్వేషన్ ఇవ్వడం కుదరదని జగన్ ఖరాకండిగా చెప్పాడు. అప్పుడు కన్నబాబు జగన్ పక్కనే ఉన్నాడు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఇలా అన్ని వర్గాలను వైసీపీ నాయకులు మోసం చేశారు. వీళ్లను ఓట్లు అడిగే అర్హత కోల్పోయారు. కాకినాడ లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ పంతం నానాజీ పోటీ చేస్తున్నారు. వీరిని భారీ మెజార్టీతో గెలిపించాల'ని కోరారు.





## జనసేనకు బ్రహ్మరథం పడుతున్న తిరుపతి వాసులు




శతఘ్ని న్యూస్: తిరుపతి సిటీ: తిరుపతిలో శనివారం ఉదయం కృష్ణాపురం ఠాణా, బేస్తా వీధి, కోలా వీధి, చింతకాయల వీధి, బొమ్మగుంట, కావమ్మ గుడి, నెహ్రూ నగర్ లు.. సాయంత్రం గిరిపురం, పరసాల వీధి, ఎస్టి రోడ్, అనంతవీధి, టీ నగర్, గాలి వీధి లలో జనసేన టిడిపి బిజెపి పార్టీలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు టిడిపి ఇన్చార్జి సుగుణమ్మ, ఆ పార్టీ సీనియర్ నాయకులు ఊకా విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం.. జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ హరిప్రసాద్, ఇన్చార్జి కిరణ్ రాయల్, మరియు వీరమహిళలు జనశ్రేణులు.. మూడు పార్టీల ముఖ్య నేతలతో కలిసి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గిరిపురం వద్ద పర్మిషన్ తో జనసేన ప్రచారం కొనసాగిస్తుండగా.. వైసిపి శ్రేణులు పర్మిషన్ లేనప్పటికీ ఒకరికొకరు ఎదురుపడి వాగ్వాదానికి దిగారు ఈ ఘర్షణలో జన శ్రేణులపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో పలువురికి కాయాలు కావడంతో హుటాహుటిన వారిని హాస్పిటలకు జనసేన నేతలు తరలించారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు మాట్లాడుతూ దౌర్జన్యాలకు దాస్టికాలకు దిగటం వైసిపికి కొత్తమి కాదని, పర్మిషన్తో మేము ప్రచారం కొనసాగిస్తున్నామని, గత కొద్ది రోజులుగా తిరుపతిలో మా ప్రచారాన్ని అడ్డుకోవడం జరుగుతుందని, గొడవే కావాలి అనుకుంటే దేనికైనా మేము సిద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో జనసేనదే గెలుపని, ఎక్కడ చూసినా ప్రజలు జనసేనకు బ్రహ్మరథం పడుతున్నారని, జనసేన ప్రచారాన్ని అడ్డుకొని, మా ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్ళకుండా వైసిపి నేతలు కుట్రలు పన్నుతున్నారని, మీ దౌర్జన్యాలకు భయపడే ప్రసక్తే లేదని జనసేన టిడిపి బిజెపి నేతలు స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో.. పెద్ద ఎత్తున జనసేన బిజెపి టిడిపి టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 28 ఏప్రిల్ 2024




# అధికారం లేకపోయినా అన్ని వర్గాలకు అండగా నిలచిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్



* బాబాయిని అసెంబ్లీకి పంపండి... దేశం మొత్తం పిఠాపురం వైపు చూసేలా చేస్తారు
* నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు
* పిఠాపురం నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ కి మద్దతుగా ప్రముఖ సినీ హీరో మెగా ప్రిన్స్ శ్రీ వరుణ్ తేజ్ ప్రచారం

శతఘ్ని న్యూస్: శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి... దేశం మొత్తం పిఠాపురం వైపు చూసేలా అభివృద్ధి చేస్తారని ప్రముఖ సినీ హీరో మెగా ప్రిన్స్ శ్రీ వరుణ్ తేజ్ గారు స్పష్టం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఒక స్థాయిలో ఉండేలా చేస్తారని తెలిపారు. తాతగారి ఉద్యోగరీత్యా మా కుటుంబం రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నివసించింది.. బాబాయ్ శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీ చేస్తున్న పిఠాపురాన్ని మా కుటుంబం మొత్తం సొంత ఊరుగా చేసుకుంటామని తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా ఆయన పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గొల్లప్రోలు మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారీ రోడ్ షో నిర్వహించారు. తాటిపర్తిలో శ్రీ వరుణ్ తేజ్ గారు మాట్లాడుతూ "పడి లేచిన కెరటంలా బాబాయ్ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఓటమిని తట్టుకుని ప్రజల కోసం పదేళ్లపాటు నిలబడ్డారు. శ్రీ చిరంజీవి గారితో సహా మా కుటుంబం మొత్తం బాబాయ్ వెనుకే ఉన్నాం. జనసేన పార్టీ ప్రస్థానంలో పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి జన సైనికుడికి ధన్యవాదాలు. నేను మీ లాంటి జన సైనికుడినే. అధికారం చేతిలో లేకున్నా కౌలు రైతుల కష్టాలు తీర్చారు. మత్స్యకారులకు అండగా నిలిచారు. అన్ని వర్గాలకు అండగా నిలచిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గ ప్రజలు గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి ఎమ్మెల్యేగా మా బాబాయ్ శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, ఎంపీ అభ్యర్థి శ్రీ ఉదయ్ శ్రీనివాస్ గారిని గెలిపించాలి" అని కోరారు.



**గ్రామాల్లో మెగా ప్రిన్స్ రోడ్ షో**

శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న శ్రీ వరుణ్ తేజ్ గారికి గ్రామ గ్రామాన ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుంచి తాటిపర్తి, వన్నెపూడి గ్రామాల మీదుగా శ్రీ వరుణ్ తేజ్ గారు రోడ్ షో నిర్వహించారు. జన సైనికులు వందల సంఖ్యలో బైకులతో ర్యాలీగా తరలిరాగా, ఆడపడుచులు దారిపొడుగునా హారతులు పట్టారు. ప్రజలు పూల వర్షంతో ముంచెత్తారు. గ్రామాల్లో ప్రజలు మొత్తం రోడ్ల మీదకు వచ్చి గాజు గ్లాసు గుర్తులు ప్రదర్శిస్తూ జనసేనకు మద్దతు తెలిపారు. పూల వర్షంలో ముంచెత్తారు. శ్రీ వరుణ్ తేజ్ గారు ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ, గాజు గ్లాసు గుర్తును చూపిస్తూ ముందుకు సాగారు. పర్యటనలో భాగంగా తాటిపర్తిలో శ్రీ అపర్ణాదేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. కొడవలి మీదుగా ఈ ప్రచార యాత్ర దుర్గాడ వరకు సాగనుంది. ఈ ఎన్నికల ప్రచారంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, కాన్ ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్ కన్వీనర్ శ్రీ వి. అజయ్ కుమార్, పార్టీ నాయకుడు, నటుడు శ్రీ సాగర్, బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ కృష్ణంరాజు, టీడీపీ యువ నాయకులు శ్రీ గిరీష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

* ఈ ఎన్నికల్లో కూటమి గెలవాలి... రాష్ట్రానికి మంచి రోజులు రావాలి

'రాజకీయ ప్రయాణంలో ఎన్ని దెబ్బలు తగిలినా వెనకడుగు వేయని నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. డబ్బు కోసం ఆశించని నాయకుడాయన. ప్రజలకు ఏదో చేయాలని రాజకీయాల్లోకి వచ్చిన ఏకైక నాయకుడు శ్రీ పవన్ కల్యాణ్ గారు' అని ప్రముఖ హీరో, మెగా ప్రిన్స్ శ్రీ వరుణ్ తేజ్ గారు స్పష్టం చేశారు. అలాంటి నాయకుడిని అసెంబ్లీకి పంపితే మనందరి కోసం మరెంతో చేస్తారని అన్నారు. రెండు వారాల్లో ఎన్నికలు ఉన్నాయి.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలి.. రాష్ట్రానికి మంచి రోజులు రావాలి అన్నారు. శనివారం సాయంత్రం పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తి, వన్నెపూడి, కొడవలి, చందుర్తి, దుర్గాడ తదితర గ్రామాల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వరుణ్ తేజ్ గారు మాట్లాడుతూ "బాబాయి పవన్ కల్యాణ్ గారు పదేళ్లుగా జనానికి మంచి చేయాలన్న తపనతో రాజకీయాలు చేస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నో మాటలు పడ్డారు. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తగిలినా వెనుకడుగు వేయకుండా నిలబడ్డారు. కౌలు రైతు కుటుంబాలకు అండగా నిలిచారు. మత్స్యకారుల కోసం నిలబడ్డారు. రాష్ట్రంలో ఎవరికి ఇబ్బంది వచ్చినా నేనున్నానంటూ పోరాటం చేశారు. ప్రజలందర్నీ సొంత కుటుంబ సభ్యులుగా భావించే శ్రీ పవన్ కళ్యాణ్ గారు, మీ కోసం పండుగల సమయంలో కూడా మా కుటుంబ సభ్యులకు దూరమయ్యారు. ప్రతి ఓటరుకి మా తరఫున చేస్తున్న విన్నపం ఒకటే, ప్రజల కోసం పోరాటం చేసే శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి. ఇక మీదట ఎవరు అడిగినా బాబాయ్ పోటీ చేస్తున్న పిఠాపురమే మా ఊరు అని చెబుతాం. ఏ పండుగ వచ్చినా మా సొంతూరు పిఠాపురం వచ్చి జరుపుకుంటాం. మే 13వ తేదీన ప్రతి ఓటరు గుర్తు పెట్టుకుని అసెంబ్లీ ఓటు శ్రీ పవన్ కళ్యాణ్ గార్కి, పార్లమెంటు ఓటు శ్రీ ఉదయ్ శ్రీనివాస్ గారికి గాజు గ్లాసు గుర్తు మీద వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి" అన్నారు.

* అపూర్వ స్వాగతం

జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన మెగా ప్రిన్స్ శ్రీ వరుణ్ తేజ్ గారికి పిఠాపురం గ్రామీణ ప్రజలు అడుగడుగునా అద్భుత స్వాగతం పలికారు. తాటిపర్తి, వన్నెపూడి, కొడవలి, చందుర్తి, దుర్గాడ గ్రామాల్లో ప్రజలంతా జనసేన నినాదాలతో హోరెత్తించారు. ఆడపడుచుల హారతులు, జనసైనికుల పూలాభిషేకం మధ్య శ్రీ వరుణ్ తేజ్ గారు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో ఆద్యంతం జనసైనికులు, టీడీపీ కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజల హర్షాతిరేకాల మధ్య ప్రతి ఒక్కరికీ గాజు గ్లాసు గుర్తును చూపుతూ, గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ శ్రీ వరుణ్ తేజ్ గారు ముందుకు సాగారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా గాజు గ్లాసు గుర్తుతో కూడిన ప్లకార్డుల ప్రదర్శించి తమ మద్దతు శ్రీ పవన్ కళ్యాణ్ గారికేనని చెప్పారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా రోడ్డు మీదకు వచ్చిన ప్రతి ఒక్కరికీ శ్రీ వరుణ్ తేజ్ గారు ధన్యవాదాలు తెలిపారు.



# శ్రీ వరుణ్ తేజ్ కి ఘన స్వాగతం


శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీ చేస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారం నిమిత్తం విచ్చేసిన ప్రముఖ సినీ హీరో, మెగా ప్రిన్స్ శ్రీ కొణిదెల వరుణ్ తేజ్ గారికి శనివారం రాజమండ్రి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. చిరంజీవి యువత అభిమాన సంఘాల నాయకులు శ్రీ ధర్మేంద్ర, శ్రీ బాబీ ఏడిద నేతృత్వంలో అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. శ్రీ వరుణ్ తేజ్ గారు గొల్లప్రోలు రూరల్ మండలం తాటిపర్తిలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం మొదలు పెట్టి వన్నెపూడి మీదుగా కొడవలి, చందుర్తి మీదుగా దుర్గాడ చేరుకుంటారు. ఎన్నికల ప్రచార ర్యాలీ, రోడ్ షో, సమావేశాల్లో పాల్గొని ప్రసంగిస్తారు.s



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024


## జగనాసుర రక్త చరిత్రపై ఎన్డీఏ చార్జ్ షీట్ ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం: ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు అర్ధం లేకుండా జగన్ ప్రభుత్వం చేసిందని టిడిపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి విమర్శించారు. శనివారం తాడేపల్లిగూడెం ఎం వి ఆర్ గ్రాండ్ లో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనాసుర రక్త చరిత్రపై ఎన్డీఏ చార్జ్ షీట్ ను ఆవిష్కరించారు. బాబ్జీ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మీకు అవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. ఇతర రాష్ట్రాలు లేనివిధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని ఆరోపించారు. కరెంటు సభ్యులను పదిసార్లు పెంచిన ఘనత ఏపీలోనే ఉందన్నారు. కేంద్రం ఇస్తున్న రాసిన బియ్యాన్ని సైతం సక్రమంగా అమలు చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగను పురస్కరించుకుని అందించే నిత్యావసర సరుకులు జగన్ ప్రభుత్వం తిలోధకాలిచ్చిందన్నారు. ఇంటింటికి రేష్మి కంపెనీ పేరుతో వ్యాన్లు కొనుగోలు చేసి వేల కోట్లు దుర్వినియోగం చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకపోగా కుప్పానికి నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. పోలవరం ప్రాజెక్టు నాశనం చేసిందన్నారు. రాజధాని పేరు చెబితే వైజాగ్ ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. రైల్వే జోన్ కు స్థలాలు, సౌకర్యాలు కల్పించకపోవడంతో జోన్ తీసుకురాలేకపోయిందన్నారు. రాష్ట్రం నుంచి 22 ఎంపీ స్థానాలు ఇస్తే స్పెషల్ స్టేటస్ను తుంగలో తొక్కిందని విమర్శించారు. స్పెషల్ స్టేటస్ గురించి కేంద్రంతో మాట్లాడిన సందర్భం లేదన్నారు. ఉమ్మడి కుటుంబం తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇస్తే కేంద్రం మెడల్ నుంచి ప్రత్యేక హోదా తీసుకొస్తామని జగన్ చెప్పి నమ్మబలికారన్నారు. మరల అవి చేస్తాం ఇవి చేస్తాం అంటూ ప్రజల ముందుకు వస్తారని, దాని నుంచి ప్రజల్ని మేలుకొలుపే విధంగా ఎన్డీఏ చార్జ్ షీట్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. రిషికొండ ఒక ఐకాన్ అని, అటువంటి రిషికొండను తవ్వేసి ఆ గ్రావెల్ ను ఎమ్మెల్యేలు, మంత్రులు అమ్మేసుకున్నారని ఆరోపించారు. ఇక్కడ డిప్యూటీ సీఎం తమ్ముడికి సైతం వందల కోట్ల లబ్ది చేకూర్చిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. ఈ క్రమంలోని ఎన్నికల్లో ఓటుకు 3000 ఇస్తామని ప్రకటన పాలు పలుకుతున్నారు అన్నారు. కోవిడ్ సమయంలో రెండు లక్షల కోట్లు కేంద్రం ఆహార భద్రత మందుల కోసం ఇస్తే దానిలో సైతం ఎమ్మెల్యేలు లంచం తీసుకున్నారు అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన 12 లక్షల కోట్లతో రెండున్నర లక్షల కోట్లు పథకాల రూపంలో లబ్ది చేకూర్చినట్లు చెబుతుందన్నారు. మిగిలిన 8 లక్షల కోట్లు ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి నేత ఈతకోట తాతాజీ మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కూటమి నాయకులు వర్తనపల్లి కాశి, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## బొలిశెట్టికి మద్దతుగా రవణం స్వామినాయుడు ప్రచారం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: త్వరలో జరగబోయే ఎన్నికలలో జనసేన పోటీ చేసే 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ స్థానాలు మరియు కూటమి అభ్యర్థులు అందరూ విజయం సాధించాలని కోరుతూ అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ శనివారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తనయులు బొలిశెట్టి రాజేష్, అఖిలభారత్ చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కటకం రామకృష్ణ, రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి ఉండవల్లి రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గోపి కృష్ణ, తులా రామలింగేశ్వర రావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోపల్లి శ్రీనివాస్, వలవల తాతాజీ, శానం రామకృష్ణ, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లి మోడి గ్రామంలో మన కోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: ముత్యాలపల్లి మోడి గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్ మరియు మాజీ శాసన సభ్యులు బందారు మాధవ నాయుడు. ఈ కార్యక్రమంలో వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, గట్టెం శ్రీను, అందే దొరబాబు, లక్కు బాబీ, దాసరి కృష్ణాజి, మారెళ్ళ మాధవి, దాసరి నాగరాజు, ముక్కు గిరి, దాసరి పండు, యర్రంశెట్టి సాయిరాం మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.




## జనసేన – టిడిపి – బిజెపి లీగల్ సెల్ విభాగం ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జనసేన – టిడిపి – బిజెపి లీగల్ సెల్ విభాగం ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మరియు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గారు విచ్చేసినారు, నాయివాదుల సంక్షేమానికి మా సంపూర్ణ తోడ్పాటును అందిస్తాం, మా గెలుపుకు న్యాయవాదుల అందరి సహకారం అందజేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మరియు అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాంరెడ్డి పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తీర్మానం చేసినారు.




## శ్యామ్ కుమార్ ని గెలిపించండి



శతఘ్ని న్యూస్: పత్తికొండ: ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి కే. ఈ శ్యామ్ కుమార్ ని గెలిపించాలని, అభ్యర్థికే ఈ శ్యామ్ కుమార్ తో పాటు జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గం సమన్వయకర్త సిజి రాజశేఖర్ శనివారం తుగ్గిలి మండలంలో కే.ఈ శ్యామ్ కుమార్ ని గెలిపించాలని, తుగ్గిలి మండలంలో, కొట్టాల, రాంపురం, చిన్నజొన్నగిరి, జాప్లతండ, లక్ష్మీ తండా, గుండాల తండా, సీజి తండా, పై చెరువు తండా, కింద చెరువు తండా, ఎర్రగుడి, రోలపాడు రోళ్ళపాడు తండా ఎల్లమ్మ గుట్ట తండా బాటతాండ మిట్టతాండా సూర్య తండా ఉపర్ల పల్లె జొన్నగిరి గ్రామాలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిజి రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే ముఖ్యంగా పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తీరాలంటే ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి కావాలంటే ఉమ్మడి అభ్యర్థి గెలవాలి గెలిస్తేనే మన నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుంది అన్నారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుగలి జనసేన పార్టీ నాయకులు, గల్లా రామచంద్ర, భీమేష్, అంజి, భార్గవ్, రాజశేఖర్, వడ్డే వీరేష్, మరియు జయవంతం చేసి ప్రతిఒక్క జనసైనికుడికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024




## 45వ డివిజన్లో సంకల్ప యాత్ర

శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బడేటి చంటి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. శనివారం 45వ డివిజన్ పరిధిలోని గోకుల్ టీవీఎస్ షో రూమ్ వద్ద నుండి సంకల్ప యాత్రను ప్రారంభించిన బడేటి చంటి ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం,కొట్టు మనోజ్ తో కలిసి నిర్వహించారు.. కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఏలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గత వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంకల్ప యాత్రలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు, బడేటి చంటి మాట్లాడుతూ అవినీతి లేని ప్రజాస్వామ్యం కావాలన్నా అవినీతి లేని అధికారులు రావాలన్నా ఈ కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.. సొంత కుటుంబాల మధ్య కలహాలు పెడుతున్న వైసీపీని ఈ ఎన్నికల్లో నామరూపాలు లేకుండా చేయాలని ఆయన కోరారు.. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాదనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని అన్నారు.. విశ్వసనీయత నైతికత లేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో నాటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ రెడ్డి ఒకే ఒక్క ఛాన్స్ అనే పదం ప్రజలకు వందేళ్ళ తరువాత కూడా మర్చిపోలేని అతిపెద్ద ప్రతికూల అనుభవాన్ని మిగిల్చిందన్నారు.. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుక పడడంతో పాటు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అనగదొక్కబడ్డారని, ఈ అయితే ఏందో ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన తరువాత 2024లో మరొక ఛాన్స్ అనే మాట వింటుంటే ప్రజల వెన్నుల్లో మనకు పుడుతుందన్నారు. నమ్మి ఒకసారి వైసీపీకి ఓటేస్తేనే రాష్ట్రం పరిస్థితి ఏంటోనని ఆలోచిస్తే సర్వత్ర వనికిపోతున్నారు. అధికారమే లక్ష్యంగా గత ఎన్నికల్లో జగన్ రెడ్డి అనేక రకాలుగా అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి, అరాచకం, విధ్వంసం, కబ్జాలు, దోపిడీలతో ప్రజల జీవితాలను భ్రష్టు పట్టించారని ఆస్తుల కల్పన గురించి కనీస ఆలోచన లేకుండా 13 లక్షల కోట్ల అప్పుల మూటను ప్రజలు నెత్తిన గుదిబండ లాగా తగిలించిన ఘనత జగన్ రెడ్డికే చెల్లిందని ఈ సందర్భంగా తెలియజేశారు.. రానున్న ఎన్నికల్లో వైసీపీని నామరూపాలు లేకుండా చేయాలని ఆయన డివిజన్ ప్రజలను కోరారు..మే 13వ తేదీన జరుగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి గారిని, పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ గారిని గెలిపించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు, నాయకులు బోండా రాము నాయుడు, రెడ్డి గౌరీ శంకర్, వేముల బాలు, పవన్, ఎమ్.డి.ప్రసాద్, నిమ్మల రవి, జనపరెడ్డి తేజ ప్రవీణ్, కురెళ్ళ భాస్కర్, సాయి రామ్ సింగ్, వీర మహిళలు తుమ్మపాల ఉమా దుర్గ, కొసనం ప్రమీల, సుధా బత్తుల శ్రీదేవి, దుర్గా బి బి పలువురు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో డివిజన్ ప్రజలు హాజరయ్యారు.

## అవనిగడ్డలో జనసేన పార్టి కార్యకర్తల సమావేశం

శతఘ్ని న్యూస్: క్రిష్ణా జిల్లా మండలాలు, అవనిగడ్డ శాసనసభ మండలి బుద్ధ ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసి. అభినందనలు తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టి జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో బుద్ధప్రసాద్, మార్కండేయ బాబు, మండలి రాజేష్, గుడివాక శేషుబాబు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, యం.పి.టి.సి. సభ్యులు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ఏర్పడిన ముఖ్య ఉద్దేశం ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. మనకి సమయం ఏక్కవ లేనందున అందరూ క్రింద స్థాయి వరకు చేరు విధంగా మీరందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అవనిగడ్డ పరిశీలకులు వద్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ పెద్దలు గౌరవనీయులైన శ్రీ బుద్ధప్రసాద్ గారితోటి కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. మనం అవనిగడ్డ నియోజకవర్గంలో పార్లమెంటు మరియు శాసనసభ రెండు ఏన్నికల గుర్తులు గాజుగ్లాసు గుర్తు రావటం సంతోషంగా ఉంది. ఎందుకంటే మనము తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు అందరిని సమన్వయం చేస్తూ ఓటును ట్రాన్స్ ఫర్ చెయ్యటానికి జనసేన పార్టి కార్యకర్తలు కంకణబద్దులౌవ్వాలని మార్కండేయ బాబు అన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న బుద్ధప్రసాద్ గారు సౌమ్యుడు ప్రజలమనిషి ప్రజా సమస్యలపై అవగాహన వుండిన వ్యక్తి అని అన్నారు. అలానే పార్లమెంటు సభ్యులు నా మిత్రులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారిని కూడా ఆఖండ మెజారిటీతో గెలిపించుటకు ప్రజలందరూ సహకరించాలని కోరినారు. మరోక పరిశీలకులు శ్రీ మండలి రాజేష్ మాట్లాడుతూ అనుభవజ్ఞులు, మాజి ఉపసభాపతిగా పనిచేసి అసెంబ్లీ ని గోప్పగా నడిపించిన మనిషి శ్రీ బుద్ధప్రసాద్ గారిని రాజేష్ అన్నారు. పదవి వున్నా లేకపోయినా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుండే వ్యక్తి మన బుద్ధప్రసాద్ గారిని తెలిపినారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాని మాష్టారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తిరుగుతూ సమస్యాను నోట్ చేసుకోని మన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి చేరవేయగలనని అన్నారు. నేను చాలా దగ్గరగా ఆయనను చూస్తున్నాను కాబట్టి ఆయన వ్యక్తిత్వం నాకు తెలుసని జాని మాష్టారు అన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు జనసేన పార్టి లో చేరినారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టి నాయకులు గుడివాక శేషుబాబు, సత్యనారాయణ, మండలం అధ్యక్షులు నాయకులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరణి శ్రీనివాసులుకు మద్దతుగా డా.పసుపులేటి ప్రచారం



శతఘ్ని న్యూస్: తిరుపతి ప్రచారంలో భాగంగా 28,30,31,36,37 వ వార్డ్ లో జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుతో ప్రచారంలో పాల్గొన్న జనసేన జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఊక విజయ్ కుమార్, జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి నాయకులు. తిరుపతిలో జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులుకు ప్రజలు బ్రహ్మరథం పట్టిన 28,30,31,36,37 వ వార్డులో జనసేన నాయకులు ఘనంగా ఆహ్వానించారు. దోచుకునే దాచుకునే నాయకులను చూసాం, భావి తరాల భవిష్యత్తు కోసం రాబోవు ఎన్నికల్లో మన గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారి ఆశయం కోసం పని చేద్దాం. పవన్ కళ్యాణ్ గారు నియమించిన తిరుపతి జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీ అరణి శ్రీనివాసులు గారిని అత్యంత మెజారిటీతో గెలిపించి జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కానుకగా ఇద్దాం. మనల్ని ముందుకి తీసుకెళ్ళే సైనికుడు లాంటి గొప్ప నాయకుడి వెంట మనం నడుస్తున్నాం, అలాంటి గొప్ప నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, అయన యుద్ధం మనకోసం చేస్తున్నారు ఆయనకి తోడుగా మనం యుద్ధంలో చేయాలి. రాబోవు ఎన్నికల్లో డబ్బుకోసం కాదు మన భావితరాల భవిష్యత్ కోసం మనం యుద్ధం చేయాలి. పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకుడిని గెలిపించి సీఎం చేద్దాం అంటూ ప్రజలను ప్రభావితం చేయాలి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్, రాష్ట్ర కార్యదర్శి అకేపాతి సుభాషిణి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, జిలా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి హేమకుమార్, జనసేన టీడీపీ బీజేపీ నాయకులు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ కాపు అసోసియేషన్ ప్రెసిడెంట్ గా తుమ్మల త్రినాధ్రావు



శతఘ్ని న్యూస్: విశాఖలో సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా తుమ్మల త్రినాధ్రావుని, ఉత్తర నియోజకవర్గ అధ్యక్షులుగా చింతల వెంకట రమణను నియమిస్తూ నియామక పత్రం అందజేసిన సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ వెల్పూరి శ్రీనివాసరావు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024









## ఇంటింటికీ జనసేన-టీడీపీ-బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం

శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామంలో ఉదయం నుండి ఉదృతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రతీ ఇంటికీ తిరుగుతూ...ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన రాజానగరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, నా సేన కోసం నా వంతు కమిటీ మెంబెర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ జనసేన – టి.డి.పి- బిజేపీల త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలం రాజానగరం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ...ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.... ప్రజా పరిపాలన తీసుకురావడానికి... మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన బత్తుల వందనాంబిక. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముసునూరు 15వ వార్డ్ లో జనసేన తరపున అళహరి సుధాకర్ విస్తృత ప్రచారం

శతఘ్ని న్యూస్: జనసేన కావలి నియోజకవర్గం ఇంచార్జి అళహరి సుధాకర్ అధ్యక్షతన కృష్ణ – పెన్నా వీరమహిళ కమిటీ మెంబర్ శ్రీమతి నాగరత్నం యాదవ్ గారి ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డ్ లో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతీ ఇంటికి వి.పి.ఆర్ ని ఎంపీగా కావ్య కృష్ణా రెడ్డి గారిని ఎమ్మెల్యే గా గెలిపించుకోవడం కావలికి ఎంతో అవసరమని, సేవచెయ్యడానికి వచ్చిన వీరిని గెలిపించి దొంగలను ఇంటికి పంపుదామ్ అనే పిలుపుతో విశృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమములో నెల్లూరు నుండి వచ్చిన వీరమహిళలు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## రైతన్న ఆకలి తీర్చడం కోసమే డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం



శతఘ్ని న్యూస్: పిఠాపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో, జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి సాయిప్రియసేవాసమితి చైర్మన్ జ్యోతుల గంగభవానీ శ్రీనివాసు ఏర్పాటుచేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు గత 53 వారాలుగా ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు అన్నసదుపాయమును కల్పించుచున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 54వ వారం ఈ శనివారం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 600 మందికి అన్నపానీయంసదుపాయమును కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల గోపి, కీర్తి చిన్నా, జ్యోతుల వీరబాబు, జీలకర్రబాను, నేమాల కన్నయ్య, జ్యోతుల నాని, విప్పర్తి కృపాకర్, సాయిప్రియసేవా సమితి సిబ్బంది రేలంగిసూర్య, సఖినాల వీరబాబు, విప్పర్తిశ్రీను తమ సేవలను స్వచ్ఛందంగా అందించారు. శ్రీమతి డొక్కాసీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు ప్రత్యేకమైన సేవలు అందిస్తూన్న వారిని ప్రత్యేకంగా సాయిప్రియసేవాసమితి చైర్మన్ జ్యోతుల గంగభవానీ శ్రీనివాసు చరవాణిలో వారిని ఆమె అభినందించారు.

## శక్తివంతమైన నాయకురాలిగా గళ్లా మాధవి

శతఘ్ని న్యూస్: గుంటూరు: వైసీపీ అరాచకాలపై , దాష్టీకాలపై ధైర్యంగా పోరాడుతూ అతి తక్కువ సమయంలోనే అత్యంత శక్తివంతమైన నాయకురాలిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్లా మాధవి ఎదిగారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బ్రిటీష్ పాలకుల నిరంకుసత్వంపై దండెత్తిన వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి స్ఫూర్తితో నేడు వైసీపీ అరాచక పాలనపై గళ్లా మాధవి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని కొనియాడారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఝాన్సీ లక్ష్మి భాయి స్ఫూర్తితో వైసీపీ పాలనపై దండెత్తిన గళ్లా మాధవి అంటూ ముద్రించిన గోడప్రతులను గళ్లా మాధవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ వైసీపీ సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళ్లా మాధవి తన గొంతుకను బలంగా వినిపిస్తోందన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైసీపీ చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టడంలో ఆమె వ్యూహాత్మకంగా ముందుకు సాగడంతో పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందన్నారు. మరోవైపు ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలపై ప్రజలతో మమేకం అవుతూ పూర్తి స్థాయిలో ఆమె అవగాహన పెంచుకోవడం శుభపరిణామమన్నారు. వైసీపీ మళ్ళీ గెలిస్తే ఊహించని స్థితిలో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలో మానవత్వం, సేవాతత్వం నిండిన మాధవిని గెలిపిస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందని ఆళ్ళ హరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్లా మాధవి మాట్లాడుతూ వైసీపీ నిరంకుశ పాలనపై క్షేత్రస్థాయిలో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఉపాధి లేక ఉద్యోగాలు లేక జీవనోపాదికరువై సామాన్య ప్రజానీకం పడుతున్న బాధలు వర్ణనాతీతమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, విజనరీ చంద్రబాబు నాయుడు, ప్రజా పోరాటాయోధుడు పవన్ కల్యాణ్ ల ఆశీస్సులతో ముందుకు సాగుతున్న తనకు ప్రజలు అండగా నిలుస్తున్నారని వారికి ఎప్పటికీ తాను రుణపడి ఉంటానన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి తనని గెలిపిస్తే ప్రజల్ని కంటికి రెప్పలా చూసుకుంటానని గళ్లా మాధవి అన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దిన్, గుర్రాల ఉమ, కొలసాని బాలకృష్ణ, దండే అన్వేష్, వడ్డె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## జాని మాష్టారుని కలసిన ఉప్పు వెంకటరత్తయ్య



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ప్రచారకర్త ప్రముఖ కొరియోగ్రాఫర్ జాని మాష్టారుని శనివారం క్రిష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య కలవటం జరిగినది. ఈసందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, మరియు ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడానికి జనసైనికులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, బిజెపి నాయకులను సమన్వయం చేసుకుంటూ అభ్యర్థులు ఘనవిజయం సాదించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 28 ఏప్రిల్ 2024







## పాలకొండ నియోజకవర్గంలో పృథ్వీరాజ్ పర్యటన

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: జనసేన పార్టీ తరపున ప్రచారానికి విచ్చేసిన సీనియర్ సినీ నటులు జనసేన పార్టీ స్టార్ క్యాంపైనర్ పృద్విరాజ్ పర్యటనలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు బ్రహ్మరథం పట్టడం జరిగింది. ప్రజలకు, గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి నిమ్మక జయకృష్ణని గెలిపించవలసిందిగా కోరిన పృథ్వీరాజ్, గర్భాన సత్తిబాబు. అనంతరం స్థానిక 8వ వార్డు వడమలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి వీధి వీధి తిరిగిన ఆయన ప్రతి ఇంటిని సందర్శించి జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేసి పాలకొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఈ పర్యటనలో పృథ్వీరాజ్ తో పాటుగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గర్భాన సత్తిబాబు పాల్గొని ఒటర్ మహాశయులను అభ్యర్థించారు.

## నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రస్తుతం మన్యం జిల్లా కి సంబందించిన పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, చిట్టీపూడివలస గ్రామంలో వైసీపీ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరిన చిట్టిపూడి వలస గ్రామ సర్పంచ్ కుప్పిలి పాపమ్మ, ఎంపిటీసీ గుంట్రెడ్డి విశాలాక్షి, గ్రామ వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులుకి సంబందించిన 400 కుటుంబాలు ఉమ్మడి పార్టీల బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసిపి పార్టీ విధానాలు నచ్చక ప్రభుత్వం అసమర్థత పాలన చూసి స్థానిక యం యల్ ఏ తీరు పైన విసిగి చెంది జనసేన పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్టిపూడి వలస వైసీపీ నాయకులు గుంట్రెడ్డి చంద్రశేఖర్, గుంట్రెడ్డి హరికృష్ణ(బజ్జి), గుంట్రెడ్డి సూర్యనారాయణ స్వామి, పూడి సింహాచలం, దార్వపురెడ్డి శ్రీరామ్ మూర్తి, మరిసిర్ల సత్యం నాయుడు, బొంతాడ గగ్గునాయుడు, రెడ్డి సూర్యనారాయణ, చిగురుకోట సీతారాములు, జక్కు సింహాచలం, కుమిలి లక్ష్మీనాయుడు, కుప్పిలి తౌడు, భవిరి ఆరోగ్యం, భవిరి రుపవతి, కుప్పిలి గణపతి, భవిరి రాజు, కుప్పిలి శ్రీనివాస్ రావు మరియు గ్రామ పెద్దలు జయక్రిష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ జిల్లా కార్యదర్శి బి పి నాయుడు, వీరఘట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, మాజీ జడ్పిటిసి గేదెల రమేష్ బాబు, మాచర్ల అనిల్ బాబు జనసేన క్రియశీలక వాలంటీర్స్ మత్స పుండరీకం, రౌతు గోపి మజ్జి శ్రీను మరియు ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జనసేన యం యల్ ఏ అభ్యర్థి జయకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం అని గ్రామ ప్రజలు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## జగన్ రెడ్డి నిరంకుశత్వ పాలనను ఎండగట్టిన శ్రీమతి పాలవలస

శతఘ్ని న్యూస్: విజయనగరం: అశోక్ బంగ్లాలో ఎన్.డి.ఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని పూసపాటి అధితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో జరిగిన పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకురాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత ఏ పి సీఎం జగన్ మోహన్ రెడ్డిపై వేసిన ఛార్జ్ షీట్ గురించి మాట్లాడుతూ వైసీపీ అరాచకాలను జగన్ మోహన్ రెడ్డి నిరంకుశత్వ పాలనను ఎండగట్టడం జరిగింది. 13 లక్షల కోట్లు అప్పుచేసి అదే అభివృద్ధి అని చెప్పుకుంటూ ప్రతీ ఒక్క ఆంధ్ర ప్రజల మీద దాదాపు 10 లక్షలు అప్పు నెత్తి మీద పెట్టాడు అని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో ఎన్.డి.ఏ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, కిమిడి నాగార్జున, బీజేపీ జిల్లా ముఖ్య నాయకులు, పాల్గొనడం జరిగినది.



